## విలేకరులు కావలెను

**పవర్** జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్

90004 88885



# Dr.PRK పవర్

పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప



## రామకృష్ణ హాస్పిటల్స్

పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం



రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ

సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 327 | శనివారం 29 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4


### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబులకు

# రాఖీ కట్టిన మహిళా కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి





**హైదరాబాద్, పవర్ న్యూస్**

రాఖీ పౌర్ణమి వేడుకలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద మహిళ నాయకురాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి స్వగృహంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఏ సదాలక్ష్మి, మహిళ నాయకురాలు ఆయనకు రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మహిళా నాయకురాళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేక గా నిలిచే రక్షాబంధన్ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం సదాలక్ష్మి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు స్వగృహాలకు వెళ్లి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు.





# అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

## రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా వాదించండి



**హైదరాబాద్, పవర్ న్యూస్**

అంతర్రాష్ట్ర జల వివాదాలపై వివిధ వేదికలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా వాదించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. సెప్టెంబరు 1న తుమ్మిడిహట్టిపై దిల్లీలో జరగనున్న అధికారుల భేటీ, సెప్టెంబరు 7న సీడబ్ల్యూసీ హైలెవెల్ కమిటీ సమావేశ ఎజెండాపై చర్చించినట్లు తెలుస్తోంది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్ర, ఏపీతో వివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. సుప్రీంకోర్టు, కేంద్ర జలవనరుల సంఘం, కృష్ణా, గోదావరి నదీ జలాల నిర్వహణ బోర్డుల్లో ఉన్న వివిధ కేసులపై సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. కేసులు ఏ దశలో ఉన్నాయి?, ఇతర రాష్ట్రాల వాదనలేంటి?, తెలంగాణ ప్రయోజనాలు వంటి అంశాలపై సీఎం ఆరా తీసినట్లు సమాచారం. సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ



**హైదరాబాద్, ఆగస్టు 28**

తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల భేటీ పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పరకాల నియోజకవర్గ వివాదంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నేరుగా సీఎం రేవంత్‌పై

### కులం, మతం, పార్టీ చూడకుండా

# అర్హులందరికీ ఇళ్లు

### లక్కీడ్రాతోనే క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- మరో 10 రోజుల్లో రెండో విడత : పొంగులేటి
- అర్హులైన పేదలకు ఇళ్లు ఇస్తున్నామన్న మంత్రి పొంగులేటి
- మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడి
- నాంపల్లి, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో నేడు లబ్ధిదారుల ఎంపిక




**హైదరాబాద్, పవర్ న్యూస్**

తెలంగాణలో ప్రభుత్వం తరపున ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తూ, అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయిస్తున్నామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడారు. నాంపల్లి, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. కులం, మతం, పార్టీ చూడకుండా ..మిగతా 2లో

### రాఖీ పండుగకు టీజీఎస్ఆర్టీసీ

# ఛార్జీల బాదుడు

- ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీపై 50 శాతం అదనం
- రాష్ట్రవ్యాప్తంగా 5,000 ప్రత్యేక బస్సు సర్వీసులు
- 1981 నాటి జీవో ప్రకారమే పెంపు అని అధికారుల వెల్లడి
- సాధారణ సర్వీసుల్లో ఛార్జీలు యథాతథం



**హైదరాబాద్, పవర్ న్యూస్**

రాఖీ పౌర్ణమి వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, టికెట్ ధరలను భారీగా పెంచడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పండుగ పూట తమ స్వగ్రామాలకు వెళ్లే సామాన్య ప్రయాణికులకు ఈ అదనపు ఛార్జీల బాదుడు భారంగా మారింది. రాఖీ పండుగను పురస్కరించుకుని ఆగస్టు 27 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,000 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. అయితే, ఈ బస్సుల్లో సాధారణ ..మిగతా 2లో

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ





**హనుమకొండ, ఆగస్టు 28:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారి నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలను కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులు మరియు రామకృష్ణ హాస్పిటల్ సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారి సోదరి పెరుమాండ్ల శిరీష గారు అన్నయ్యకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయతలకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ అన్నారు. అనంతరం డాక్టర్ రామకృష్ణ గారు, ఆయన సతీమణి పెరుమాండ్ల శాలిని గారితో కలిసి సోదరి శిరీష గారిని, ఆమె భర్త మరియు పోలీస్ శాఖలో పనిచేస్తున్న హరినాథ్ గారిని ఘనంగా సత్కరించి కానుకలు అందజేశారు.

ఈ సందర్భంగా సోదరి, బావగారి ఆశీర్వాదాలను డాక్టర్ రామకృష్ణ దంపతులు తీసుకున్నారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, "రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, నమ్మకం, ఆప్యాయతలకు ప్రతీక. సోదరి కట్టే రాఖీ అన్నకు ఎల్లప్పుడూ అండగా, బాధ్యతగా నిలవాలని గుర్తుచేస్తుంది. కుటుంబ సభ్యులందరితో కలిసి ఈ పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది" అని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, సన్నిహితులు మరియు రామకృష్ణ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ రామకృష్ణ గారికి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాలతో జరిగాయి.







# వరదలపై జైశంకర్ సమీక్ష

- సహాయక చర్యలకు అత్యంత ప్రాధాన్యత
- నెల జీతం విరాళంగా ఇచ్చిన నేపాల్ మంత్రులు
- నేపాల్‌లో వరద సహాయక చర్యలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమీక్ష
- నేపాల్ వరదల బాధితులను ఆదుకునేందుకు ప్రధాని, మంత్రుల కీలక నిర్ణయం

2

# ములుగు డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు రాఖీ కట్టిన మంత్రి సీతక్క

## ఆత్మీయ బంధాలకు వేదికగా నిలిచిన అశోక్ నివాసం

## మనసుతో కలిసిన ప్రతి ఒక్కరూ కుటుంబమే: మంత్రి సీతక్క

(హనుమకొండ-పవర్):

రాఖీ కేవలం చేతికి కట్టే దారం కాదు.. అది ప్రేమకు ప్రతీక, నమ్మకానికి నిదర్శనం. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ నివాసం ఆత్మీయ అనుబంధాలకు నిలయంగా మారింది. సొంత రక్తసంబంధీకులు, తోడబుట్టిన అక్కాచెల్లెళ్లతో పాటు, అశోక్‌ను తమ సొంత అన్నగా భావించిన పలువురు ఆడబిడ్డలు ఆయన నివాసానికి తరలివచ్చి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

**ఆకట్టుకున్న అక్కా-తమ్ముళ్ల అనుబంధం:**

ఈ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్వయంగా పైడాకుల అశోక్‌కు రాఖీ కట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



రాజకీయ బంధాలను మించి, కుటుంబ ఆత్మీయతతో మంత్రి సీతక్క అశోక్‌కు రాఖీ కట్టి ఆశీర్వదించడం అక్కడి వాతావరణాన్ని భావోద్వేగభరితంగా మార్చింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. "రక్త సంబంధం ఉన్నవారే కుటుంబం కాదు, మనసుతో కలిసిన ప్రతి ఒక్కరూ కుటుంబమే" అని పేర్కొన్నారు. అశోక్‌ను తమ్ముడిగా భావిస్తూ ఆప్యాయత చాటుకోవడం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

**?రక్షణగా నిలవడం నా బాధ్యత: పైడాకుల అశోక్**

అశోక్ నివాసానికి వచ్చిన ప్రతి ఆడబిడ్డ "మీరు మా అన్న.. మా కష్టాల్లో అండగా ఉండాలి" అనే నమ్మకంతో రాఖీలు కట్టారు. రక్త సంబంధం లేకపోయినా తనను అన్నగా భావించి రాఖీ కట్టిన ప్రతి ఆడబిడ్డ ప్రేమను హృదయపూర్వకంగా స్వీకరిస్తున్నానని పైడాకుల అశోక్ తెలిపారు. రాఖీ కట్టిన ప్రతి చేతికి ఎల్లవేళలా రక్షణగా నిలవడమే తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# వరదలపై జైశంకర్ సమీక్ష

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

వరదలతో అతలాకుతలమైన పొరుగుదేశం నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక, గాలింపు చర్యలపై భారత్ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుత పరిస్థితులపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమీక్షించారు. నేపాల్‌లో సహాయక చర్యలకు భారత్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు నేపాల్ మంత్రులు తమ నెల జీతాన్ని విపత్తు సహాయ నిధికి విరాళంగా ఇవ్వాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. కాఠ్‌మాండూ, బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయాలతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నట్లు జైశంకర్ తెలిపారు. నేపాల్‌లో ఉన్న భారతీయుల క్షేమం, ప్రస్తుత పరిస్థితిపై తాజా సమాచారం సేకరించినట్లు పేర్కొన్నారు. నేపాల్‌కు మరింత సహాయ సామగ్రి పంపే అంశంపైనా విదేశాంగ శాఖలోని సంబంధిత విభాగాలతో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. ఇప్పటికే భారత్ సహాయ చర్యల్లో భాగస్వామ్యం కాగా, అవసరమైన మరిన్ని వస్తువులను పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా, ఆయన మంత్రివర్గ సహచరులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ ఒక నెల జీతాన్ని ప్రధానమంత్రి విపత్తు సహాయ నిధికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. రసువా జిల్లాలోని భోటే కోశీ ప్రాంతంలో వరదల వల్ల జరిగిన నష్టం, సహాయక చర్యలు, పునరావాసం, పునర్నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. వరదలతో నష్టపోయిన వ్యక్తులు, వ్యాపార సంస్థలకు ప్రత్యేక సహాయ, పునరావాస ప్యాకేజీ సిద్ధం చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు.



### భారత్ నుంచి 25 వేల టన్నుల డీఏపీ

వ్యవసాయ రంగానికి ఇబ్బందులు తలెత్తకుండా నేపాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ నుంచి 25 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ ఎరువులను ప్రభుత్వాల మధ్య ఒప్పందం (+2+) విధానంలో కొనుగోలు చేసేందుకు కృషి సామగ్రి కంపెనీ లిమిటెడ్‌కు సూత్రప్రాయ అనుమతి ఇచ్చింది. వరదల కారణంగా రవాణా వ్యవస్థ దెబ్బతినడం, పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడటంతో ఎరువుల సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

### జిన్‌పింగ్ అధ్యక్షతన అత్యవసర సమీక్ష

నేపాల్-టిబెట్ సరిహద్దు వరదలపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కూడా అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన, సహాయక, గాలింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విపత్తులో మృతిచెందిన వారికి సంతాపంగా సమావేశంలో జీ జిన్‌పింగ్, ఇతర నేతలు కొద్దిసేపు మౌనం పాటించారు. గల్లంతైన చైనా, విదేశీ పౌరులందరినీ గుర్తించి రక్షించేందుకు శాస్త్రీయంగా గాలింపు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

### భారత్-నేపాల్ వాణిజ్యానికి వరద దెబ్బ

వరదల ప్రభావం భారత్-నేపాల్ సరిహద్దు వాణిజ్యంపైనా పడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా సోనౌలి సరిహద్దు వద్ద నేపాల్‌లోకి వెళ్లాల్సిన సరకు వాహనాలు భారీగా నిలిచిపోయాయి. భారత వైపు సుమారు 16 కిలోమీటర్ల మేర ట్రక్కుల క్యూ ఏర్పడింది. కాఠ్‌మాండూ సహా నేపాల్‌లోని వివిధ ప్రాంతాలకు సరుకులు తీసుకెళ్లే వాహనాలు రహదారులు దెబ్బతినడంతో ముందుకు కదలలేకపోతున్నాయి. రాకపోకలు ఆలస్యమైతే ఇరు దేశాల మధ్య సరకు సరఫరాపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. సోనౌలి వద్ద పర్యవేక్షణ పెంచి వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు.

### నేపాల్‌కు మళ్లీ వరద ముప్పు

ఇదిలా ఉండగా, నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో బారియర్ లేక్ కట్ట బద్దలైంది. వరద శిథిలాలతో ఏర్పడిన ఆ భారీ సరస్సు కట్ట శుక్రవారం బద్దలైంది. టిబెట్ వైపున గిరోంగ్ పోర్టుకు కేవలం 10కిలోమీటర్ల దూరంలో శిథిలాలతో ఏర్పడ్డ సరస్సు కట్ట తెగిపోయిందని నేపాల్ పోలీసులు అత్యవసర అలర్ట్ జారీ చేశారు. భోటే కోశీ, త్రిశూలీ నదీ పరివాహక స్థానికులు, భద్రతా బలగాలు, రెస్క్యూ సిబ్బంది వెంటనే సురక్షిత జోన్లకు వెళ్లిపోవాలని హెచ్చరించారు. విపత్తు సంభవించిన ప్రాంతంలో బురద, నీటి మట్టం అమాంతం పెరుగుతోందని, మరో భారీ వరద ముంచెత్తే ముప్పు ఉందని నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. అటు టిబెట్‌లో చైనా సైతం తన సహాయక చర్యలను పూర్తిగా నిలిపేసింది.

# రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ

మొదటి పేజీ తరువాయి...



చేసిన వ్యాఖ్యలు, ఆపై పీసీసీ క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిద్ధమవ్వడం కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. కేబినెట్ నుంచి సురేఖపై వేటు పడుతుందనే ప్రచారం జరుగుతున్న తరుణంలో, రాఖీ పండుగను పురస్కరించుకుని ఆమె నేరుగా సీఎం నివాసానికి వెళ్లడం విశేషం. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డితో పాటు ఆయన మనవడికి, అల్లుడికి కొండా సురేఖ ఎంతో ఆత్మీయంగా రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ పవిత్రమైన పండుగ రోజున ఎలాంటి రాజకీయాల గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. తాను అందరికీ సోదరినని, రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు, అండదండలు సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే శక్తిని, ఆయురారోగ్యాలను ఆయనకు ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నట్లు సురేఖ తెలిపారు.



## కులం, మతం, పార్టీ చూడకుండా

# అర్హులందరికీ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి...

అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామన్న ఆయన, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామని మంత్రి తెలిపారు.

మరో రెండు, మూడు రోజుల్లో నిర్మాణం ప్రారంభం : ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటివరకు హైదరాబాద్‌లోని 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తి చేసినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రెండు, మూడు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం ప్రారంభిస్తారని, వాటిని ఏడాదిలోపే పూర్తి చేసి ఆడబిడ్డల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని ప్రకటించారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోమని మంత్రి స్పష్టం చేశారు. 10 సంవత్సరాల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు వస్తుందని చెప్పారు. ఇల్లు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తాకట్టు పెట్టుకునేందుకు సైతం అనుమతి ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా లక్కీ డ్రాతోనే ఇళ్లను కేటాయిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

4 నియోజకవర్గాల్లో ఎంపిక : క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సందర్భంగా మొదటి విడతలో 7,380 ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఇల్లు నిర్మించి ఇస్తున్నామని అన్నారు. ఒక్కో ఇందిరమ్మ ఇల్లు విలువ రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షలు ఉంటుందని చెప్పారు. నాంపల్లి, రాజేంద్రనగర్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

4 రోజుల పాటు లక్కీ డ్రా : మొదటి దఫాలో 7,340 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అర్హులకు అందించనుంది. ఆయా నియోజకవర్గాల్లో 4 రోజుల పాటు లక్కీ డ్రా నిర్వహణ ఉండనుంది. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. 19 వేల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. ఇళ్లు దక్కని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ తెలిపారు.

"క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకామనీ) ప్రాంతంలో లక్ష ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి నియోజకవర్గంలో మొదటి విడతలో భాగంగా సుమారు 500ల చొప్పున ఇళ్లు వస్తున్నాయి. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు కూడా ఫైనల్ చేశాం. ఎవరైతే లాటరీలో ఈరోజు ఇళ్లు పొందుతున్న ఆడబిడ్డలున్నారో వారికి సంవత్సరంలోపే ఇంటిని అద్భుతంగా కట్టి ఆ ఇళ్లను ఆ ఆడబిడ్డ పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తాం. రిజిస్ట్రేషన్‌కు కూడా ఎలాంటి ఛార్జీలు ఉండవు. పదేళ్ల తర్వాత వారు ఆ ఇంటిని అమ్ముకునేందుకు వెసులుబాటు ఉంటుంది. మరో నాలుగు నియోజకవర్గాల్లో కూడా స్థలాలను గుర్తించాం. టెండర్ల ప్రక్రియ చేపట్టబోతున్నాం. అక్కడ కూడా వారికి ఇళ్లను నిర్మించి ఇస్తాం" -పొంగులేటి శ్రీనివాస రెడ్డి, గృహనిర్మాణశాఖ మంత్రి

లాటరీ తీసిన బాలుడి కుటుంబానికే ఇల్లు : ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి పరిధికి సంబంధించి ఓ బాలుడితో మంత్రి పొంగులేటి టోకెన్ తీయించారు. అయితే అందులో ఆ బాలుడి తల్లి పేరే (జరపుల లక్ష్మీ) వచ్చింది. ఈ సన్నివేశం అందరినీ ఆనందానికి గురిచేసింది. ఇలాంటి సందర్భాలు చాల అరుదుగా జరుగుతుంటాయి. చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని, స్వచ్ఛమైన మనసున్నవారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్వీట్ చేశారు. దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నేరవేరుతున్నందున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బ్రతకాలని ఆ ఆడబిడ్డను మనసారా ఆశీర్వదించానంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## రాఖీ పండుగకు టీజీఎస్ఆర్టీసీ

# ఛార్జీల బాదుడు

మొదటి పేజీ తరువాయి...

ఛార్జీల కంటే 50 శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) నుంచి జడ్చర్లకు సాధారణ ఛార్జీ రూ. 150 ఉండగా, ప్రత్యేక బస్సుల్లో దానిని రూ. 190కి పెంచారు. అదేవిధంగా, కరీంనగర్‌కు వెళ్లే సూపర్ డీలక్స్ బస్సులో సాధారణ టికెట్ ధర రూ. 300 ఉండగా, ప్రస్తుతం రూ. 400 వసూలు చేస్తున్నారు. ఛార్జీల పెంపుపై ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్సు ఎక్కిన తర్వాత తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ధరల పెంపుపై ముందే ప్రకటన విడుదల చేస్తే బాగుండేదని పలువురు ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై టీజీఎస్ఆర్టీసీ పీఆర్వో ప్రసన్న స్పందిస్తూ వివరణ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో 1981లో వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) ప్రకారం, పండుగ సమయాల్లో నడిపే ప్రత్యేక బస్సుల్లో సాధారణ ధర కంటే 1.5 రెట్లు అధికంగా వసూలు చేసే వెసులుబాటు సంస్థకు ఉందని ఆమె స్పష్టం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుడు, హనుమకొండ జిల్లా కార్యదర్శి నివాసంలో కన్నులపండువగా రక్షాబంధన్ మహోత్సవం

## కుటుంబ సభ్యుల కలయికతో మిన్నంటిన పండుగ వాతావరణం

(ఆత్మకూరు-పవర్)



సోదరసోదరీమణుల పవిత్ర అనుబంధానికి, ఆత్మీయతల ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుల హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం-రాణి దంపతుల నివాసంలో అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించబడ్డాయి. పవిత్రమైన రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులందరూ ఒకేచోట చేరి ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగను జరుపుకున్నారు.

ఈ వేడుకల్లో భాగంగా ఇర్సడ్ల సదానందం కుమార్తె స్రవంతి తన తండ్రి సదానందంతో పాటు సోదరులు రామ్మోహన్, వంశీకృష్ణ, హర్షిత్‌లకు ఎంతో అనురాగంతో రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, ఉన్నతిని కాంక్షిస్తూ శుభాకాంక్షలు అందజేశారు. అదేవిధంగా కూతురు శ్రీవర్షిత తన తాతయ్య ఇర్సడ్ల సదానందం, తండ్రి రామ్మోహన్, బాబాయి వంశీకృష్ణలకు ఎంతో ప్రేమాభిమానాలతో రాఖీలు కట్టి వారి ఆశీస్సులు పొందింది. ఈ మహోత్సవంలో ఇర్సడ్ల సదానందం-రాణి దంపతులు, స్రవంతి-వెల్దె రాజు దంపతులు, రామ్మోహన్-శారద దంపతులు, పిల్లలు శ్రీవర్షిత, హర్షిత్, అల్లుళ్లు విఘ్నేశ్వర్, సహన్ మరియు వంశీకృష్ణ తదితర కుటుంబ సభ్యులందరూ పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా కుటుంబ పెద్దలు మాట్లాడుతూ.. పండుగలు కుటుంబాల మధ్య అనుబంధాలను, ఆత్మీయతలను మరింత బలపరుస్తాయని పేర్కొంటూ ప్రజలందరికీ రక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

## జావెలిన్ క్షిపణుల కొనుగోలుకు

# భారత్ మొగ్గు

### జావెలిన్ యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతున్న భారత్

### ఆటోమేటెడ్ గైడెన్స్ మెకానిజంతో పని చేసే జావెలిన్ క్షిపణులు

### భారత సైనిక రంగానికి భారీ ఊతం ఇవ్వనున్న అత్యాధునిక క్షిపణులు

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా భారత్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా నుంచి అత్యాధునిక 'ఫైర్ అండ్ ఫర్గెట్' సాంకేతికత కలిగిన 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేయడానికి భారత్ సిద్ధమవుతోంది. భారత సాయుధ దళాల ఆధునికీకరణలో భాగంగా ఈ ప్రతిపాదిత రక్షణ ఒప్పందం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. భుజంపై నుంచి ప్రయోగించే ఈ జావెలిన్ క్షిపణి వ్యవస్థ ఆటోమేటిక్ గైడెన్స్ మెకానిజంతో పనిచేస్తుంది. దీనివల్ల క్షిపణిని ప్రయోగించిన తర్వాత అది టార్గెట్‌ను స్వయంగా గుర్తించి దెబ్బతీస్తుంది. అదే సమయంలో, క్షిపణి ప్రయోగించిన సైనికుడు శత్రువుల దాడి నుంచి తప్పించుకోవడానికి లేదా సురక్షిత ప్రాంతంలో తలదాచుకోవడానికి తగిన సమయం లభిస్తుంది. ఎత్తైన పర్వత ప్రాంతాలు, సరిహద్దు వద్ద శత్రుదేశాల ట్యాంకులు, సాయుధ వాహనాలను సమర్థవంతంగా అడ్డుకోవడానికి ఈ జావెలిన్ క్షిపణులు అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. భారత సరిహద్దుల్లో రక్షణను మరింత కట్టుదిట్టం చేసేందుకు అమెరికాతో జరుగుతున్న ఈ రక్షణ ఒప్పందం భారత్ సైనిక రంగానికి సాంకేతికంగా పెద్ద ఊతాన్ని ఇవ్వనుంది.

# విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!

మొదటి పేజీ తరువాయి...

దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది. మొత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద, మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది. విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్హత ఉన్న విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పవిత్ర శ్రావణ శుక్రవారం, రాఖీ పండగ వేళ భద్రకాళి అమ్మవారి సేవలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు**

**ప్రజలందరికీ శ్రావణ శుక్రవారం, రక్షాబంధన్ శుభాకాంక్షలు**

(హనుమకొండ-పవర్):
పవిత్రమైన శ్రావణ శుక్రవారం మరియు రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, దేవస్థాన అధికారులు ఘన స్వాగతం పలికారు.?అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పండితులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.?పూజల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని భద్రకాళి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పవిత్రమైన శ్రావణ శుక్రవారం మరియు అక్కాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# నేపాల్ విపత్తుపై కేంద్ర విదేశాంగ మంత్రికి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లేఖ

**భారత రాయబార కార్యాలయ అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడిన ఎంపీ**

**తెలంగాణ బాధితులకు తక్షణ సహాయం, స్వదేశానికి తరలింపుపై ప్రత్యేక దృష్టి**

(హనుమకొండ-పవర్):
నేపాల్‌లో సంభవించిన ఘోర విపత్తు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు తీవ్రంగా గాయపడటం, మరికొందరు ప్రాణాలు కోల్పోవడం, కొందరు గల్లంతైన ఘటనపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాల ఆందోళనను పరిగణనలోకి తీసుకుంటూ ఆమె కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి శ్రీ ఎస్. జైశంకర్‌కు అత్యవసర లేఖ రాశారు.
నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం ద్వారా గాయపడిన తెలంగాణ బాధితులకు తక్షణమే అత్యుత్తమ వైద్య సహాయం, మందులు మరియు ఆసుపత్రి వసతులు కల్పించాలని ఎంపీ కోరారు. అలాగే విపత్తులో మృతి చెందిన వారి మృతదేహాలను వేగంగా గుర్తించి, అధికారిక ప్రక్రియను పూర్తి చేసి వారి స్వస్థలాలకు భద్రంగా తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

**గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు చర్యలు:**
ఇప్పటికీ ఆచూకీ లభించని తెలంగాణ పౌరుల కోసం నేపాల్ స్థానిక అధికారులు, రెస్క్యూ బృందాలతో సమన్వయం చేసుకుంటూ శోధన చర్యలను మరింత వేగవంతం చేయాలని డా. కడియం కావ్య కోరారు. క్షేత్రస్థాయి సమాచారాన్ని నిరంతరం బాధిత కుటుంబాలకు అందిస్తూ ఆందోళన తగ్గించాలని సూచించారు.

**రాయబార కార్యాలయ అధికారులతో ఫోన్ సంభాషణ:**
లేఖ రాయడమే కాకుండా, కాఠ్మాండూలోని భారత రాయబార కార్యాలయ ఉన్నతాధికారులతో ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడారు. బాధితుల పరిస్థితి, మృతదేహాల గుర్తింపు, గాలింపు చర్యల పురోగతిని సమీక్షించారు. నేపాల్‌లో చిక్కుకున్న ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడికి అండగా నిలిచి, వారు సురక్షితంగా స్వదేశం చేరేవరకు సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆమె అధికారులను కోరారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు రాఖీ కట్టిన సోదరి రాజేశ్వరి, మనోవికాస కేంద్రం చిన్నారులు

**– కుటుంబ సభ్యులతో పాటు క్యాంపు కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**

**– అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ: విశ్రాంత ఐపీఎస్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





(హనుమకొండ-పవర్):
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు నివాసంలో మరియు సుబేదారిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలను అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.
?సోదరికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు:
ఈ పవిత్ర పర్వదినాన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో పాటు ఆయన సోదరుడు కృష్ణమూర్తికి వారి సోదరి రాజేశ్వరి ఆత్మీయంగా రాఖీలు కట్టి, తీపి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల వెలకట్టలేని ఆప్యాయతానురాగాలకు ఈ పండుగ నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. రక్షాబంధన్‌ను కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

**చిన్నారులతో కలసి ప్రత్యేక వేడుకలు:**
అనంతరం సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమకొండ మల్లికంబ మనోవికాస కేంద్రానికి చెందిన ప్రత్యేక చిన్నారులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు రాఖీలు కట్టి తీపి తినిపించారు. చిన్నారుల ప్రేమకు మురిసిపోయిన ఎమ్మెల్యే వారికి మిఠాయిలు పంచిపెట్టి ఆశీస్సులు అందజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు సైతం ఎమ్మెల్యేను కలసి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన రాఖీ పౌర్ణమి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**



# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి రాఖీ కట్టిన ఎంపీ కడియం కావ్య

**రాఖీ పౌర్ణమి వేళ అన్నకు శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ**

**అన్నచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ: ఎమ్మెల్యే నాయిని**

(హనుమకొండ-పవర్):
రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డికి రాఖీ కట్టారు.
?ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల పవిత్ర అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ వేళ ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని నివాసానికి/కార్యాలయానికి చేరుకుని ఆయనకు సోదరభావంతో రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఇరువురు ప్రజాప్రతినిధులు పరస్పరం రాఖీ పౌర్ణమి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పవిత్రమైన ఈ పండుగ రోజున ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండాలని, నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు రాఖీలు కట్టిన సోదరీమణులు

**అక్కాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక రక్షాబంధన్: అరూరి రమేష్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు**





(హనుమకొండ-పవర్):
రాఖీ పౌర్ణమి (రక్షా బంధన్) పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని నివాసంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్‌కు ఆయన సోదరీమణులు రాఖీలు కట్టి ఆత్మీయంగా ఆశీర్వదించారు.
?ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ.. అన్నా-చెల్లెళ్ల పవిత్ర అనుబంధానికి, అక్కా-తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ అని పేర్కొన్నారు. ప్రేమ, ఆప్యాయత, నమ్మకం మరియు ఆత్మీయతలకు నిదర్శనంగా నిలిచే ఈ రక్షా బంధన్ వేడుకను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.
?అక్కాచెల్లెళ్ల ఆత్మీయతానురాగాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన రాఖీ పౌర్ణమి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**



## మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు

**మంగళ హారతులతో ఆశీర్వదించిన అక్కాచెల్లెళ్లు**
**అన్నాచెల్లెళ్ల అనుబంధం, ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ: దాస్యం వినయ్ భాస్కర్**

(హనుమకొండ-పవర్):
రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్‌కు ఆయన నివాసంలో సోదరీమణులు ఆత్మీయంగా కలిసి రాఖీలు కట్టారు. పవిత్రమైన ఈ పండుగ రోజున సోదరీమణులు ఆయనకు రాఖీలు కట్టి, సాంప్రదాయ పద్ధతిలో మంగళ హారతులు ఇచ్చి వేదాశీర్వాదాలు అందజేశారు.?ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలు, ఆత్మీయతల కలయికతో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సోదరీమణులు చూపించిన ప్రేమాభిమానాలకు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.?అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల పవిత్ర అనుబంధానికి, ఆత్మీయతకు రాఖీ పండుగ గొప్ప ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబంలోనూ సంతోషాలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు రాఖీలు కట్టిన సోదరీమణులు

**హైదరాబాద్ నివాసంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**
**అన్నాచెల్లెళ్ల ప్రేమానుబంధం చిరస్థాయిగా నిలవాలి: ఎర్రబెల్లి దయాకర్ రావు**



(హనుమకొండ-పవర్):
అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి, ప్రేమకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావుకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.ఈ పవిత్ర పర్వదినాన ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఆయన సోదరీమణులు శ్రీమతి బియ్యాల నళిని దేవి, శ్రీమతి తక్కెళ్లపల్లి వారిజా ఆత్మీయంగా రాఖీలు కట్టి, మంగళ హారతులతో ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల అనురాగం, ఆత్మీయత, అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే చిరస్థాయిగా ఉండాలని ఆకాంక్షించారు. సోదరీమణుల ప్రేమకు ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

## తెలంగాణ రాష్ట్ర ఓరుగల్లు దళిత చైతన్య సభ వాయిదా



**వరంగల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్**

వరంగల్, ఆగస్టు 28 (పవర్ న్యూస్ ):
హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్‌లో వరంగల్, జనగామ, హన్మకొండ జిల్లాల ఈ నెల 30న నిర్వహించాల్సిన "ఓరుగల్లు కాంగ్రెస్ పార్టీ దళిత చైతన్య సభ" అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ దళిత కాంగ్రెస్ నాయకులతో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌తో చర్చించిన అనంతరం సభ నిర్వహించే కొత్త తేదీ, వేదికను ఖరారు చేసి ప్రకటించనున్నట్లు తెలిపారు.కొత్త తేదీ, వేదిక ఖరారైన వెంటనే సభ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, కార్యాచరణ ప్రణాళికను వెల్లడిస్తామని పేర్కొన్నారు. సభ వాయిదా నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సహకరించాలని కోరారు.సభ వాయిదా పడినందున ఈ నెల 30న హయగ్రీవాచారి గ్రౌండ్‌కు ఎవరూ రావద్దని చిలువేరు శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలకు రాఖీలు కట్టిన మానసిక దివ్యాంగ చిన్నారులు

**కనకదుర్గ కాలనీ నివాసంలో ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలు**
**దివ్యాంగ పిల్లలతో పండుగలు జరుపుకోవడంలోనే నిజమైన ఆనందం: కడియం కావ్య, కడియం శ్రీహరి**





(హనుమకొండ-పవర్):
సోదర సోదరీమణుల అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ వేడుకలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి హనుమకొండ కనకదుర్గ కాలనీలోని తమ నివాసంలో అత్యంత వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు. మల్లికాంబ మనోవికాస కేంద్రం మానసిక దివ్యాంగ చిన్నారుల సమక్షంలో ఈ రక్షాబంధన్ మహోత్సవం కన్నులపండువగా సాగింది.

**స్వచ్ఛమైన ఆప్యాయత చూపి చిన్నారులు:**
ఈ సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రం నుండి వచ్చిన మానసిక దివ్యాంగ చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రాఖీలు కట్టారు. పిల్లలు చూపించిన ప్రేమానురాగాలకు ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ భావోద్వేగానికి గురయ్యారు. రాఖీలు కట్టిన చిన్నారులకు వారిద్దరూ స్వయంగా మిఠాయిలు తినిపించి, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులతో కాసేపు సరదాగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను ఆరా తీశారు.

**దివ్యాంగ పిల్లల సంక్షేమానికి అండగా ఉంటాం:**
ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. పండుగలు, వేడుకలు అంటే కేవలం మన కుటుంబ సభ్యులతోనే కాకుండా, సమాజంలో ప్రత్యేక ఆదరణ, ప్రేమాభిమానాలు అవసరమైన దివ్యాంగ పిల్లలతో కలిసి జరుపుకోవడంలోనే నిజమైన సంతృప్తి, ఆనందం లభిస్తుందని పేర్కొన్నారు. మానసిక దివ్యాంగ పిల్లలకు సమాజంలో సరైన ప్రోత్సాహం అందించాలన్నారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. దివ్యాంగ పిల్లల సంక్షేమానికి, మల్లికాంబ కేంద్ర అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.
ఈ వేడుకల్లో మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు, ప్రతినిధులు, చిన్నారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

## తొర్రూరులో AMC చైర్మన్ కుమారుడి దోతి వేడుకలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**చిరంజీవిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి శాసనసభ్యురాలు**



(తొర్రూరు-పవర్):
తొర్రూరు పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న బిఆర్ గార్డెన్‌లో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (AMC) చైర్మన్ శ్రీ అనుమాండ్ల తిరుపతి రెడ్డి కుమారుడి దోతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చిరంజీవిని ఎమ్మెల్యే ఆశీర్వదించి, అతని భవిష్యత్తు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
?అనంతరం శ్రీ అనుమాండ్ల తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వారితో కలిసి వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

## ఎమ్మెల్యే నాయినికి రాఖీ కట్టిన మహిళా నాయకురాళ్లు

**బాలసముద్రం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**
**ఆడపడుచులకు పండుగ కానుకలు అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





(హనుమకొండ-పవర్):
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహిళా నాయకురాళ్లు, పలువురు మహిళలు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డికి ఆత్మీయంగా రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనకు రాఖీ కట్టిన ప్రతి ఆడపడుచుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రత్యేక పండుగ కానుకలను అందజేశారు. మహిళా నాయకురాళ్లతో ఆత్మీయంగా ముచ్చటించి వారి ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బంక సరళ, పలువురు మహిళా నాయకురాళ్లు, పార్టీ శ్రేణులు మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

## కలెక్టర్ సత్య శారద కు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు అయూబ్





వరంగల్, ఆగస్టు 28(పవర్ న్యూస్ )
అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యశారద ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ అందజేసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారద జిల్లా అధ్యక్షుడు అయూబ్ కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనురాగానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి సోదరుడు తన సోదరీమణులకు అండగా నిలవాలని అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.సోదరీమణులతో రక్షాబంధనం కట్టించుకున్న సోదరులందరూ తమ తమ రంగాల్లో విజయాలు సాధించి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాద సతీష్, తదితరులు పాల్గొన్నారు.